

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 12 ఫిబ్రవరి 2024


## జనసేన – టీడీపీ ప్రభుత్వంలో యువతకు ఉన్నచోటే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం



* వైసీపీ వచ్చాక ఉన్న పెట్టుబడులు వెనక్కిపోయాయి
* పాలకులకు ఇసుక దోపిడిపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు
* సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టాలి
* తెనాలి నియోజకవర్గ పర్యటనలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్
* కొల్లిపర మండల పరిధిలో జనసేనలోకి పలువురి చేరికలు

శతఘ్ని న్యూస్: యువతకు ఉన్న చోటే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జనసేన – టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో వచ్చిన పెట్టుబడులు సైతం వైసీపీ అధికారంలోకి వచ్చాక వెనక్కి మళ్లాయనీ, కొత్తగా వచ్చిన పెట్టుబడులు కూడా ఏమీ లేవన్నారు. ఆదివారం తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తూములూరు సుగాలి కాలనీలో పలువురు యువకులు శ్రీ మనోహర్ గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం హనుమన్ పాలెం, అన్నవరపులంక గ్రామాల్లో పర్యటించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "వైసీపీ ఇసుక దోపిడి, ఉన్న రోడ్లు నాశనం చేయడం మినహా జరిగిన అభివృద్ది లేదు. ఎన్నికల ముందు వచ్చి ముద్దులుపెట్టారు. ఇప్పుడు జనాన్ని గుద్దులు గుద్దుతున్నారు. బటన్లు నొక్కుడు కార్యక్రమం తప్ప ఒక్క రోడ్డు వేసింది లేదు. రాష్ట్రంలో అభివృద్ధి ఉంటే పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తేనే యువతకు ఉపాధి లభిస్తుంది. ఉపాధి కోసం ఎదురు చూస్తున్న యువతకు మన ప్రాంతంలోనే అవకాశాలు కల్పిస్తాం. రూ.15 వేల కోసం సుదూర ప్రాంతాలకు పోయే పరిస్థితులు రాకూడదు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టీడీపీ అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు గార్ల నాయకత్వంలో మంచి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందాం. ప్రజలంతా సుపరిపాలనకు పట్టం కట్టాలి అని అన్నారు.

* అనారోగ్యంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం

అన్నవరపు లంక గ్రామంలో ఇటీవల శ్రీమతి గోన శేషకుమారి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామ పర్యటనలో భాగంగా ఆమె కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ మనోహర్ గారు, గ్రామ జనసేన శ్రేణులు సమీకరించిన రూ.1.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందచేశారు. మృతురాలికి ఇద్దరు చిన్నారులు ఉన్నారన్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శ్రీ మనోహర్ గారు, పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కనిగిరిలంకకు చెందిన శ్రీ మేకా ప్రవీణ్ అనే జనసేన క్రియాశీలక సభ్యుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, పామర్రు నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ తాడిశెట్టి నరేష్ రూ. 10 వేలు, గ్రామ ప్రజలు రూ. 2 వేలు మనోహర్ గారి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: విజయనగరంలో జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో కొర్నాన రామకృష్ణ సమక్షంలో 7 వ డివిజన్ దాసన్నపేట నుంచి 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్వి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు మీ మీ డివిజన్లో ప్రతి ఒక్కరు బూత్ కమిటీ స్థాయి నుండి ఉమ్మడి జనసేన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు సాధనకే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి నుండి జనసేన పార్టీ లోకి భారీగా చేరికలు

శతఘ్ని న్యూస్: పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండలం, జిల్లా కార్యదర్శి మరియు యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు పూల చైతన్య మోహన్ మరియు మండల అధ్యక్షుడు ఏ.వి బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి చిత్తూరు జనసేన పార్టీ ఆఫీస్ నందు డీకే చైతన్య ఆదికేశవులు సమక్షంలో వి.కోట మండలం చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కె రెడ్డి భాస్కర్ (పొట్టు భాస్కర్) మరియు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కుప్పు స్వామి నాయుడు, వీర మహిళలు ఉష, సుశీలమ్మ, డి.రాజేంద్ర, మహేష్, రామ్మూర్తి, వినాయక, విజయ్, వినోద్, జునోజ్, మరియు నియోజకవర్గంలో తదితర కార్యకర్తలు 50 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో కష్టపడి పార్టీని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.




## అగ్నిప్రమాద బాధితులకి అండగా పితాని



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం, ఐ.పోలవరం మండలం,తిళ్ళకుప్ప గ్రామానికి చెందిన ఎస్సీ గ్రామంలో మూడు ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అయి, సర్వం కోల్పోయారు. విషయం తెలుసుకున్న వెంటనే జనసేన రాష్ట్ర పిఎసి సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఆ ఇళ్లను సందర్శించి 20 వేల రూపాయల నగదు, బియ్యం మరియు నిత్యావసర వస్తువులు, బట్టలు ఇచ్చి వారి కుటుంబాలకు జనసేన–టీడీపీ ప్రభుత్వం వచ్చాక వారికి ఇల్లు నిర్మించి ఇస్తామని వారికి హామీ ఇచ్చి ధైర్యం చెప్పి, జనసేన పార్టీ మీకు ఎల్లపుడు అండగా ఉంటుందని వారికి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కపునడు నియోజకవర్గ ఇంచార్జ్ పెమ్మిరెడ్డి వీరవెంకట సత్యనారాయణ, కేశనకుర్రు గ్రామ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీను, ఉండ్రు సత్య నారాయణ, సత్తియ్యనాయుడు, జగదీష్ నాయుడు, పెన్నాడ శివ, సలాది రాజా, భీమాల సూర్య, సంసాని పాండురంగారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024

ADITYA HOSPITALS
Healthcare... Redefined
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI
MBBS, MD, DNB, FCD
PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI
MBBS, DGO, DNB
GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072




# అమలాపురం జనసేనకే కేటాయించాలి




శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శనివారం అమలాపురం నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ డి.ఎం.ఆర్ శేఖర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎం.ఆర్ శేఖర్ అధినేత పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో జనసేనకు బలమైన ఆదరణ ఉందని, ఈ ఎన్నికల్లో కోనసీమ జిల్లా వ్యాప్తంగా జనసేన విజయకేతనం ఎగరవేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అమలాపురం అసెంబ్లీ స్థానాన్ని జనసేన పార్టీకే కేటాయించాలని పవన్ కళ్యాణ్ ని ప్రత్యేకంగా డిఎంఆర్ శేఖర్ కోరడం జరిగింది. డి.ఎం.ఆర్ శేఖర్ తో వారి సతీమణి భవాని, జనసేన అమలాపురం పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ యాళ్ల సతీష్, అమలాపురం జనసేన సీనియర్ నాయకుడు కంచుపల్లి అబ్బులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 12 ఫిబ్రవరి 2024







# ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ - జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కూకట్‌పల్లి నియోజకవర్గం

## గాదె సమక్షంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: గుంటూరు: జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకురాలు హరి సుందరి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో పోలిశెట్టి కృపావతి, అడపా అంజలి, కోట శ్యామల ఆదివారం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరికి గాదె మెడలో పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024







## ధర్మవరం జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: ధర్మవరం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి చిలకం మధుసూదన రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 36వ వార్డ్ కొత్తపేటకు చెందిన 10 కుటుంబాలు ఆదివారం జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. చేరిన వారు షేక్ మహబూబ్ బాషా, దేవరకొండ సాంబశివ, షేక్ చాంద్ భాషా, దేవరకొండ కాశి, బోయ నాగేష్, వసంతం నాగేష్, దాసరి కిరణ్. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ, ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు గొట్లురు జీవి, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బైర నాగరాజుని మర్యాదపూర్వంగా కలిసిన బొంతు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా, రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది దేవస్థానం గ్రామంలో ఎంపీటీసీ బైర నాగరాజుని మర్యాదపూర్వంగా కలిసిన జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము, మలికిపురం మండల అధ్యక్షులుమల్లిపూడి సత్తిబాబు, దొమ్మేటి సత్యనారాయణ.



## అశేష ప్రజానీకానికి చేరువగా "జనంలో జనసేన"

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణంలో ప్రతిఇంటికి జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఎన్నికలగుర్తు "గాజు గ్లాస్" ను వివరించే విధంగా గత కొన్ని రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా "జనంలో జనసేన" కార్యక్రమం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా సాగుతుంది. ఆదివారం పట్టణంలోని యస్.వి నగర్, కృష్ణా నగర్, ఆర్.యస్.రోడ్డు లలో జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నాసర్ఖాన్, పివిఆర్ కుమార్, పత్తి నారాయణ, అల్లం సుబ్రహ్మణ్యం, కె.ఆర్, మౌల, వీరయ్య, సాయిరాజు, రమణ, వీరమహిళలు సుహాసిని, చిన్నమ్మి, మదులత, చెంగమ్మ, నూరి, లక్ష్మి, స్నేహలత, మౌనిక, లోలా, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యనగూడెం గ్రామంలో జనం కోసం జనసేన

శతఘ్ని న్యూస్: పోలవరం: కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం గ్రామంలో మండల అధ్యక్షులు తోట రవి, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, పోలవరం నియోజకవర్గం ఇంఛార్జి చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత భారీగా పాల్గొని ఘన స్వాగతం పలికారు. బైక్ కార్లతో భారీ ర్యాలీగా పవన్ కళ్యాణ్ గారి పవన్ రావాలి పాలన మారాలి స్లోగన్స్ తో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పార్టీ గాజు గ్లాస్ గుర్తుని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ పార్టీ బలోపేతానికి కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుంది అని, ప్రజలను గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వం నేడు ప్రజలకు అభివృద్ధి చేసేశాము అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేసిందో చూపాలని, ప్రజలు ప్రతి ఒక్కదాన్ని గమనిస్తున్నారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసి అభివృద్ధి చేయడం చేతకాని ఎమ్మెల్యే, ఈరోజు తన భార్యకు టికెట్ తెచ్చుకొని ఇప్పటివరకు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తానంటే ఎలా నమ్ముతారు అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి వారిని మోసగించడం ఈ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తగదని 20, 24 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీని 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని పోలవరం నియోజకవర్గంలో వైసిపిని భూస్థాపితం చేస్తామని అన్నారు. మీరు సిద్ధమని సోషల్ మీడియాలో ఫ్లెక్సిల మీద వేసుకున్నప్పటికీ మిమ్మల్ని నమ్మటానికి జనాలు సిద్ధంగా లేరని, మీరు ఇంటికి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, చోడిపిండి సుబ్రహ్మణ్యం, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను, ఏపూరి సతీష్, ప్రగడ రమేష్, గొలిశెట్టి శ్రీనివాస్, చావ్వ రాము, కోన కుమార్, దాకారపు మధు, లీగల్ సెల్ రామ్మోహన్, భువనేశ్వరి, ఉమా మహేశ్వరీ, కొండాబత్తుల నరసింహ, తాడేపల్లి గోపి, వామిశెట్టి మధు, సుంకర రాజేష్, నులకని శ్రీను, నరాల శ్రీను, చిన్నం మహేష్, సింగంశెట్టి శ్రీను, పారేపల్లి గగన్, వెంకట్ డాక్టర్, పారేపల్లి పండు, పారేపల్లి శ్రీను, మేకల గోపి, వాడపల్లి నాని, జనసైనికులు వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




సోమవారం, 12 ఫిబ్రవరి 2024



## ఇచ్చిన మాట, నేరవేర్చిన: బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి వడ్డవల్లి 16వ వార్డులోని శాస్త్రి నగర్ కు చెందిన పాస్టర్ సత్యానందం వారి కమిటీ సభ్యులు మహా పాదయాత్రలో భాగంగా సియోను దేవాలయములకు మరమ్మతులకు అలాగే అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావుని కోరడం జరిగినది. ఇచ్చిన మాట మరవకుండా పాదయాత్ర, శ్రీరాజశ్యామల యాగం అనంతరం సీయోను దేవాలయము పాస్టర్ ను, కమిటీ సభ్యులను పిలిచి లక్ష పదహారు రూపాయలు(1.00,016) చెక్కును అందించిన బొర్రా. మాట మరవకుండా సహాయం చేసిన బొర్రాకు ఆత్మీయ సత్కారం చేసిన పాస్టర్ సత్యానందం చర్చి కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, గోన జోయాబు, తాళ్లూరి ప్రేమాకుమార్, బండారు నాగరాజు, జిర్రా గణేష్. ఈ నగదును చర్చి మరమత్తులకు, అభివృద్ధికి ఉపయోగిస్తామన్న సభ్యులు.

## బొర్రాను సన్మానించిన నాదెండ్ల మిత్ర బృందం



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని సత్తెనపల్లి నియోజకవర్గం కొమెరపూడి నుండి నకరికల్లు మండలం చేజర్ల కపోతేశ్వర స్వామి ఆలయం వరకు మహాపాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి ఐదు రోజులు శ్రీరాజశ్యామల యాగం నిర్వహించిన సంకల్ప దీక్షాపరుడు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు తలపెట్టిన రాజశ్యామల యాగాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం సత్తెనపల్లి రూరల్ మండలం అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసైనికులు వెంకట అప్పారావుకు చిరు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలక పూర్ణ, షేక్ ఖాసిం, షేక్ రఫీ, షేక్ యునీస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలతో సత్య ఆదర్శ్ పుట్టినరోజు వేడుకలు




శతఘ్ని న్యూస్: రాజోలు: గోగున్నమటం గ్రామానికి చెందిన జనసేన నాయకులు అధిమూలం హరి ప్రసాద్ కుమారుడు సత్య ఆదర్శ్ 7వ పుట్టినరోజు సందర్భంగా రాజోలులో స్టేట్ బ్యాంకు వీధిలో పుట్టుక తోనే అంగ వైకల్యంతో బాధపుడుతున్న గాలిదేవర వీరవెంకట సత్యనారాయణకి మరియు మానసిక వికలాంగుల అనాధ ఆశ్రయంలో మరియు మొగలి కుదురు సత్య సాయి అనాధ ఆశ్రయంలో 36000 రూపాయల నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యకమంలో జనసేన వీరమహిళ ఉలిశెట్టి అన్నపూర్ణ, గోగున్నమటం సర్పంచు అల్లు విజయ లక్ష్మి, సురేష్ బాబు, జనసేన నాయకులు పోతు కాశి, పంచదార చినబాబు, ఆదిములపు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

శతఘ్ని న్యూస్: రాజంపేట: జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో మండలంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. చల్లపల్లి శ్రీనివాసరావు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, దేవుని ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొంది ఎమ్మెల్యేగా అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ తో పాటు అడుగు పెట్టాలని ఆయన కోరారు.



## కావలి టికెట్ జనసేనకే కేటాయించాలని కోరుతున్నా: నాదెండ్ల

శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: జనసేన కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ కొంతమంది నాయకులతో కలిసి శనివారం మంగళగిరి పార్టీ ఆఫీస్ లో పొలిటికల్ అఫ్ఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని కలిసి కావలి పార్టీ ఆఫీస్ ఓపెనింగ్ కు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్ నెల్లూరు జిల్లా మొత్తంలో కావలి టికెట్ కావాలని గట్టిగా కోరుతున్నానని, ఇప్పుడు బీజేపీ కూడా పొత్తులో ఉంది కాబట్టి సమీకరణాలు మారబోతున్నాయి, సీట్ల సర్దుబాటులో చాలా మార్పులు ఉండబోతున్నాయి కావున పొత్తులో ఏ ఏ పార్టీలు ఎక్కడెక్కడ పోటీచేసేదీ త్వరలో నిర్ణయిస్తాయి అని. కావున ఇప్పుడు సీట్లలో మార్పులు తప్పక ఉంటాయని అలానే కావలి అభ్యర్థిగా జనసేన పార్టీకే కావాలి అని గట్టిగా అడుగుతున్న సందర్భంలో అళహరి సుధాకర్ ను పరిగణలోకి తీసుకుంటామని సూచన ప్రాయంగా చెప్పడము జరిగింది. ఈ మధ్య కొంత మంది తనని కలిసినప్పుడు వారితో ప్రోటోకాల్ అనేది ఉంటుందని మీరు ఇంఛార్జి తోనే కలిసి పనిచేయాలని అప్పుడే వారికి గుర్తింపు వస్తుందని సూచించినట్లు తెలిపారు. అదే సందర్భఒగ కావలి నియోజకవర్గంలో అత్యంత పెద్ద పార్టీ ఆఫీస్ ఓపెన్ చేస్తున్నందుకు అళహరి సుధాకర్ ను వారికి సహకరించిన నాయకులకు అభినందనలు తెలిపారు. నాదెండ్లను కలిసిన వారిలో కృష్ణయ్య, రుషికేశ్, సుధీర్, ఆలా శ్రీనాథ్, వెంకయ్య, అగస్టిన్, మురళి, శ్రీను, పాని, శ్రీకాంత్, సందీప్ తదితరులు హాజరయ్యారు.



## సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం, సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కొత్తపల్లి శివప్రసాద్, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, బంగారుపాళ్యం మండల ఉపాధ్యక్షులు, బాలసుబ్రమణ్యం, కాపు సంక్షేమ సేన యువత అధ్యక్షుడు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు ఢిల్లీ సుల్తాన్, ప్రధాన కార్యదర్శులు వేముల పవన్, యువరాజ్ చంద్ర, మాధవ, మండల కార్యదర్శులు కరవాది శివా, కుమార్ రాజా, నూరుల్లా, భరణి, జనసైనికులు, వీర మహిళలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు అందరూ జనసేన పార్టీకి ఎప్పటికీ అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఆయనకు మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ గ్రామంలో ఓటుకు నోటు నిషిద్ధం అనే నినాదాన్ని మరొకసారి అందుకున్నారు.

## ఏపీ శివయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పూతలపట్టు, ఐరాల మండలం, గుబలవారిపల్లిలో ఘనంగా కనుమ పండుగ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత గ్రామస్తులు కార్యక్రమానికి విచ్చేసిన 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గుబలవారిపల్లి గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల పంచాయతీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే.పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి వాసు, కార్యదర్శులు గూడేలు త్యాగరాజులు, చెల్లె రాజేష్, చక్రవర్తి మరియు గ్రామ పెద్దలు బాలకృష్ణ, చంద్రమణి, జయచంద్ర, మరియు మాజీ వార్డు సభ్యులు చంద్రమౌళి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జనసేన పార్టీ యువ నాయకులు ప్రకాష్, చెల్లె బాలాజీ, చెల్లి రాజా, దేవేంద్ర, ప్రసాద్ పాల్గొని విజయవంతం చేశారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
సోమవారం, 12 ఫిబ్రవరి 2024






# రాష్ట్ర భవిష్యత్తు, యువతకు భరోసాకు జనసేనపార్టీని ఆదరించాలి: కోన తాతారావు

శతఘ్ని న్యూస్: గాజువాకలో ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి 66వ వార్డులో ఇందిరా కోలనీ, కొత్త గాజువాక, బీసీ రోడ్డు, సీతారామ్ నగర్, అజీమాబాద్, కణితి రోడ్డు, మార్కెట్ ప్రాంతాల్లో జనసేన పీఏసి సభ్యులు, గాజువాక ఇంచార్జి కోన తాతారావు పాదయాత్ర చేపట్టారు. యువతకు ఉపాధిలేక ప్రతి ఇంటిలోనూ ఒక్కరు పక్క రాష్ట్రాలకు వలస వెళ్ళటం, ఎక్కడ చూసినా అద్వానమైన రోడ్లుతో ప్రజలు సమమతం. అడ్డు అదుపులేకుండా నిత్యావసరాల ధరలు పెరుగుదల, కొనుగోలు శక్తి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందిలు ఎదుర్కొంటూరని పాదయాత్రలో నేరుగా కనిపించాయన్నారు. వైసిపి పాలనలో ముస్లిమ్ సోదరులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పదకాలు అందకపోవటం, వున్న పథకాలు రద్దు చేశారని ఆరోపించారు. పేద వాడికి పట్టెడు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ లను రద్దు చేయటం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు చిన్నపాటి ఇళ్ళు కట్టుకోవాలంటే వైసిపి కార్పొరేటర్లకు లక్షల్లో లంచాలు ఇవ్వాల్సి వస్తుందని కోన తాతారావు దృష్టికి ప్రజలు తేవటం జరిగింది. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకంలోనూ వైసిపి నేతల అవినీతి, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు, దౌర్జన్యాలు కనిపించేయన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వంపై విసుగు చెందారని, రాబోయ్యేది జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకున్న పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమ పాలన అందిస్తారని తెలిపారు. బడుగు బరహీన, మైనారిటీ వర్గాలకు తోడుగా నిలుస్తామని, ప్రజలకు అన్ని వేళలో అందుబాటులో ఉండి, సుపరిపాలన అందించడమే దేయంగా పనిచేస్తాం అని కోన తాతారావు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు అధ్యక్షులు పోల రౌతు వెంకట రమణ,జనసేన నాయకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, లంక లతా, గంధం వెంకటరావు, వీరబాబు, మహ్మద్ ఆలి, మల్లిక, జిలాని, వరసాల శ్రీనివాస్, భాషా, అల్లాడ రవీంద్ర, వల్లి, మాక షాలిని, సాడె రామారావు, సనపల ఢిల్లేశ్వరావు, జ్యోతి రెడ్డి, కాదా శ్రీనివాస్, లంకల మురళిదేవి తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024







## గల్ఫ్ సేన జనసేన యూఏఈ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



శతఘ్ని న్యూస్: యూఏఈ, గల్ఫ్ సేన జనసేన యూఏఈ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం అబుదాబిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గల్ఫ్ దేశాల జనసేన ఇంచార్జి కేసరి త్రిమూర్తులు, గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ చంద్రశేఖర్ మొగళ్ల, వీరమహిళలు మంజుల మొగళ్ల, సమీరాలు హాజరవడం జరిగింది. రక్తదాన శిబిరం నిర్వహించిన ప్రాంతీయ కన్వీనర్లు అడ్డాల నాని, కె.డి. ఎస్ నారాయణ, కృష్ణ కిషోర్, అలాగే అబుదాబి జనసైనికులు కిరణ్, సూర్య, స్వామి, చంటి, నరేష్, దుర్గా సాయి, ప్రత్యేకంగా ఇంచార్జి త్రిమూర్తులు, చంద్రశేఖర్ అభినందించారు. 40 మంది పైగా రక్తదానం చేశారు. కార్యకర్తలు ఎప్పుడూ సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి అనే జనసేన అధినేత ఆశయాలకు అనుగుణంగా గల్ఫ్ దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునాము అని త్రిమూర్తులు తెలిపారు. రక్త దానం చేసిన కార్యకర్తలకు గల్ఫ్ జనసేన నుండి జనసేన గుర్తు గాజు గ్లాసు అభినందన పత్రం జాతీయ కన్వీనర్ చంద్రశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం ప్రభుత్వం ప్రజా ధనంతో నిర్వహిస్తున్న సిద్ధం అనే కార్యక్రమనికి మేముకుడా సిద్ధం అనే పోస్టర్ ని జనసేన నాయుకులు విడుదల చేశారు.





## శవ రాజకీయాలకు పేటెంట్ హక్కు వైసీపీదే

శతఘ్ని న్యూస్: గుంటూరు: కలుషిత మంచినీరు తాగి ముక్కుపచ్చలారని ఒక గిరిజన యువతి మృతి చెందటమే కాకుండా ఎంతోమంది అస్వస్థతకు గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంటే వారిని ఆదుకోవాల్సింది పోయి శవ రాజకీయాలు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలపై ఆరోగ్యశాఖామంత్రి రజిని మాట్లాడటం సిగ్గుచేటని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మండిపడ్డారు. శవ రాజకీయాల పునాదులపై ఏర్పడిన పార్టీ ఏదో ప్రజలందరికీ తెలుసన్నారు. అసలు శవ రాజకీయాలకు పేటెంట్ హక్కే వైకాపాది అంటూ దుయ్యబట్టారు. డయేరియాతో మృతిచెందిన పద్మ పార్ధీవదేహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి రజినీ బ్యానర్లపై పెట్టిన శ్రద్ధలో కాస్తన్నా ప్రజారోగ్యంపై పెడితే బాగుండేదని విమర్శించారు. ప్రచారం ఎక్కువ పని తక్కువలా మంత్రి పనితీరు ఉంటుందని ఎద్దేవా చేశారు. ప్రజలను కాపాడలేని మంత్రి రజినీ ఆరోగ్యశాఖామంత్రిగా అనర్హురాలు అంటూ దుయ్యబట్టారు. పద్మ మృతికి డయేరియా కారణం కాదంటూ సాక్ష్యాత్తూ నగర కమీషనర్ వ్యాఖ్యానించటం దుర్మార్గమన్నారు. తమ చేతకానితనాన్ని , బాధ్యతారాహిత్యాన్ని ఇలా సమర్ధించుకోవటం సిగ్గుచేటన్నారు. స్వయంగా ప్రభుత్వాసుపత్రి సూపరెండెంట్ 19 మంది డయేరియా బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని చెబుతుంటే , కమీషనర్ ఇలా వ్యాఖ్యానించటం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర రాజధాని కేంద్రమైన గుంటూరు నగరంలో తాగటానికి గుక్కెడు రక్షిత మంచినీరు అందించలేని స్థితిలో నగరపాలక సంస్థ పాలకవర్గం , ఉన్నతాధికారులు ఉన్నారంటే ఇంతకన్నా సిగ్గుపడాల్సిన విషయం మరొకటి ఉండదన్నారు .ప్రజలు పదేళ్లు శాసనసభ్యుడిగా అధికారాన్ని ఇస్తే నియోజకవర్గాన్ని అన్నివిధాలా అధః పాతాళ్లోనికి తీసుకెళ్లిన ఘనత స్థానిక ఎమ్మెల్యే ముస్తఫాకే దక్కుతుందంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు కలుషిత మంచినీరు తాగి తీవ్ర అస్వస్థతతో ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఉంటే అండగా నిలిచి ధైర్యం చెప్పాల్సిన ముస్తఫా అడ్రెస్ లేకుండా పోయాడని తూర్పారపట్టారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకులకు కానీ అధికారులకు కానీ జవాబుదారీతనం లేదని ఆయన విమర్శించారు. యధారాజా తథా నాయకులు అన్నట్లుగా రాష్ట్రంలో పాలన సాగుతోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు దెబ్బతిన్న పైప్ లైన్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి కలుషిత నీరు సరఫరా కాకుండా చూడాలని కోరారు. పద్మ మృతితో దిక్కులేకుండా పోయిన ఆమె కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించటంతో పాటూ అన్నివిధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆళ్ళ హరి డిమాండ్ చేశారు. పద్మ అంతిమయాత్రలో డివిజన్ అధ్యక్షుడు కొండూరి శ్యామ్, నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్, రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, బందెల నవీన్, సయ్యద్ షర్ఫుద్దీన్, కొనిదేటి కిషోర్, నండూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## జగన్ రెడ్డి అర్జునుడు కాదు – పరిపాలన చేతకాని అధముడు



శతఘ్ని న్యూస్: గుంటూరు: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పదే పదే తనను తాను అర్జునుడిగా చెప్పుకుంటున్నాడని, జగన్ రెడ్డి అర్జునుడు కాదని పరిపాలన చేతకాని అధముడని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 56వ డివిజన్ అధ్యక్షుడు పులిగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు జనసేన పార్టీ శ్రేణులకు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఎప్పుడైతే రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిందో ఆ క్షణం నుంచి రాష్ట్రానికి శని పట్టిందన్నారు. ఎవరిని కదిలించినా కష్టాలు, కన్నీళ్లు తప్పా ప్రజల మొహంలో ఎక్కడా సంతోషం కనపడటం లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల జీవితాలు చిన్నాభిన్నామయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అరాచకాల నుంచి, దాష్టీకాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల్లో నెలకొన్న ఆగ్రహానికి వైసీపీ భూస్థాపితం అవ్వటం ఖాయమని నేరేళ్ళ సురేష్ అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ యాత్రల పేరుతో ఎన్ని సినిమాలు తీసినా, ఎన్ని తీర్థయాత్రలు చేసినా వైసీపీకి అంతిమయాత్ర తప్పదని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో ఓటమి నుంచి వైసీపీని ఏ శక్తీ కాపాడలేదని పేర్కొన్నారు. జనసేన టీడీపీ నేతృత్వంలో ఏర్పడే ఉమ్మడి ప్రభుత్వంలోనే రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయన్నారు. తూర్పు నియోజకవర్గ ప్రజలు నేరేళ్ల సురేష్ ను ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే సుపరిపాలన అందిస్తాడని, ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాడని వడ్రాణం మార్కండేయ బాబు అన్నారు. నెహ్రూ నగర్ నుంచి మొదలైన జనసేన యాత్ర వీవర్స్ కాలనీ వరకు జరిగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నేరేళ్ళ సురేష్, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, జిల్లా ఆధికార ప్రతినిధి ఆళ్ళ హరి పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, కార్పొరేటర్లు దాసరి లక్ష్మి దుర్గ, యర్రంశెట్టి పద్మావతి, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, తెలుగుదేశం నాయకులు యర్రగోపు నాగేశ్వరరావు, బత్తెన శంకర్, ఆనందపు వెంకటేశ్వరరావు, కొంగర క్రిష్ట, హుస్సేన్, పులిగడ్డ గోపి, స్థానిక డివిజన్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరరావు, కార్మిక నాయకుడు సోమి ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి ఉదయ్, యడ్ల నాగమల్లేశ్వరరావు, 48 డివిజన్ అధ్యక్షులు అంబటి కుమార్, నగర కార్యదర్శులు బండారు రవీంద్ర, పావులూరి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి కిట్టు, బిట్రగుంట శ్రీనివాసరావు, నగర కార్యదర్శి కలగంటి త్రిపురా కుమార్, శనక్కాయల హైమావతి, జలగం మల్లేశ్వరి, 3వ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, గడసాని అరుణ పాకనాటి రమాదేవి, శ్రీపతి భూషయ్య, నాదెండ్ల రాము, సూదా నాగరాజు, గుర్రాల ఉమా, మెహబూబ్ బాషా, 51వ డివిజన్ అధ్యక్షులు గాజుల రమేష్, 9వ డివిజన్ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్, 14వ డివిజన్ అధ్యక్షులు పవన్ నాయక్, 44వ డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకి, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024






## 37వ వార్డులో జనసేన కార్యాలయం ప్రారంభించిన వంశీకృష్ణ యాదవ్

శతఘ్ని న్యూస్: విశాఖ, 37వ వార్డ్ అధ్యక్షులు గరికిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ పాల్గొని, నూతన వార్డ్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మొదటగా జ్యోతిరావు పూలే, దాదా సాహెబ్ అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు విశాఖలో జనసేన పార్టీ మరింత బలోపేతానికి ప్రతి వార్డ్ లో జనసేన సిద్ధాంతాలు ప్రజలకు తెలియజేసే విధంగా రూపకల్పన చేస్తామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గద్దె దిగిపోయే రోజులు కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి, 32వ వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు, వారాహి యాత్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ పట్నాయక్, వివిధ వార్డ్ అధ్యక్షులు, నాయకులు, శ్రావణ్, నీలం రాజు, ఆంథోనీ, యజ్ఞశ్రీ, రుపాదేవి, శ్యామ్, హరి, సూరిబాబు, యాల్లాజి, భాస్కర్, నరేష్, పవన్, సతీష్, జనసేన వీర మహిళలు, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.












## వార్డ్ ప్రెసిడెంట్లను సన్మానించిన అళహరి సుధాకర్

శతఘ్ని న్యూస్: ఇంఛార్జి కావలి నియోజకవర్గం: జనసేన పార్టీ తరుపున కావలి 29, 16, 22, 18 మరియు 17 మునిసిపల్ వార్డ్ లలో గత కొంత కాలంగా ప్రతీ ఇంటికి జనసేన సిద్ధాంతాలతో ప్రజలలోకి వెళుతున్న వార్డ్ ప్రెసిడెంటులతో కలిసి ఆదివారం విట్స్ కాలేజ్ సెంటర్లో ఇంఛార్జి అళహరి సుధాకర్ నాయకులతో కలిసి జానీ, జిలానీ, షమ్మి, రాజా, రమణయ్య, జ్యోతి, ఇమ్రాన్, మాధవ, లకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వార్డ్ అధ్యక్షులు వారి వారి వార్డులో జానీ ఆధ్వర్యములో 16 నుండి 18, 22 & 29వ వార్డులో కలిసి ఒక గ్రూప్ గా ప్రతీ ఇంటికి జనసేన ఇంఛార్జి ఆదేశాలతో అని చెబుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలు వివరిస్తూ ఈ వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టి జనసేన – టీడీపీ పార్టీలకు అధికారం వచ్చేలా ఓటువేసి గెలిపించ వలసినదిగా కోరుతూ వీరు చేసిన చేస్తున్న కృషికి మనస్సు పూర్తిగా వీరికి శాలువాలు కప్పినా అభినందనలు అని తెలిపారు. మరియు కావలి అధికార ప్రతినిధి రుషికేశ్, జానీ మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని కొంతకాలంగా పజలలోకి వెళుతుంటే ప్రజలు వైసీపీ ప్రభుత్వాఒ పైన వ్యతిరేఖత ఎక్కవగా ఉంది అని రాబోయే ఎలక్షన్లలో వైసీపీ అరాచక పాలన నుండి విముక్తి కలిగించి తప్పక ఓడించి జేఎస్పీ-టీడీపీ అభ్యర్థికి తప్పక గెలిస్తాము అని అన్నారు. ఇదే విధంగా ప్రతీ వార్డ్లో జనసేన పార్టీ ఇంటింటికి తిరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కృష్ణయ్య, మల్లి, ఎం శ్రీను, నవీన్, కొండయ్య, మందా శ్రీను, నరేష్, పవన్, దీపు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా సాధికారత జనసేన-టీడీపీలతోనే సాధ్యం: పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 7వ డివిజన్ నీరుగంటి వీధిలో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన-టీడీపీ పార్టీలకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగాభి వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని, వారి ఆర్థిక ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా రాష్ట్ర స్థూల ఆదాయంలో మహిళల వాటా ఏమాత్రం లేకుండా చేసారని, దీనికి తోడు డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసి వారి సాధికారతను దెబ్బతీసాడని, జగనన్న పాలవెల్లువ వల్ల మహిళలకు ఒరిగింది ఏమి లేదని కనుక మహిళలంతా ఈ విశయాలన్ని గ్రహించాలని జనసేన-టీడీపీ పార్టీలతోనే మహిళలకు సముచితమైన సాధికారత లభిస్తుందని వారి ఆర్థిక ఆత్మగౌరవం పెంపొందించేందుకు పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటారని అన్నారు. వీటితో పాటు స్థానిక డివిజన్ లో పందుల స్వైర విహారం చేస్తున్నాయని, గడిచిన నెల నుంచి మంచినీరు ఏమాత్రం రావడం లేదని అయినప్పటికీ స్థానిక వైకాపా కార్పొరేటర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024







## కొండపేట గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ మరియు పల్లె పల్లెకు జనసేన

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల మండలం, కొండపేట గ్రామంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమక్షంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదే విధంగా శ్రీమతి లోకం మాధవి ఇంటింటికి తిరుగుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు గాజు గ్లాసుపై వేసి జనసేన–టిడిపి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరడం జరిగింది. గ్రామంలో సమస్యలు గురించి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసిన త్రాగునీరు కోరడం ఉందని వీధి దీపాలు మరియు కాలువలు సరైన స్థితిలో లేవని, సంక్షేమ పథకాలు ఉన్నవారికి ఇచ్చి లేని వారికి ఇవ్వడం లేదని కనీసం ఈ వైసిపి ప్రభుత్వం అధికారులు కానీ నాయకులు గాని అసలేమీ పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోయారు. శ్రీమతి లోకం మాధవి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన–టిడిపి ప్రభుత్వ రాగానే నియోజకవర్గంలో త్రాగునీరు సమస్య ఉండదని ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి వచ్చే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామ ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండల సీనియర్ నాయకులు మరియు గ్రామ ప్రజలు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జగన్ రెడ్డిని గద్దె దింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజకవర్గం: ఇచ్ఛాపురం "శంఖారావం" బహిరంగసభలో ఇచ్ఛాపురం జనసేన ఇన్ ఛార్జి దాసరి రాజు మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప... జగన్ రెడ్డిని గద్దె దింపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. విజన్–2020 చంద్రబాబుది అయితే జగన్ రెడ్డిది విధ్వంసక విధానం. చంద్రబాబు ముందుచూపుతో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. అన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం వచ్చినా ఇచ్ఛాపురానికి స్వాతంత్ర్యం రాలేదు. వంశధార ప్రాజెక్టును పూర్తిచేసేందుకు చంద్రబాబు కృషిచేస్తే.. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత నీరుగార్చారు. కొందరికి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఎంతో మంది పేద విద్యార్థులు నష్టపోతున్నారు. ఇచ్ఛాపురంలో 30వేల మందికిపైగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత కిడ్నీ వ్యాధిగ్రస్తులను పట్టించుకోవడం లేదు. 200 పడకల ఆసుపత్రిలో కనీసం నెఫ్రాలజిస్ట్ లేరు. ఇచ్ఛాపురం మినీ స్టేడియం ఏర్పాటు సమస్య సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉంది. జనసేన–టీడీపీ ప్రభుత్వంతో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం. మనమే అధికారపక్షం, మనమే ప్రతిపక్షం.. ఇగోలు వీడి జనసేన–టీడీపీ కలిసి చేయాలని దాసరి రాజు పేర్కొన్నారు.



## దాసరి రాజు, చంద్రమోహన్ లకు బెంతో ఒరియాల వినతిపత్రం

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, ఆదివారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో శంఖారావం మహాసభ కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త దాసరి రాజు మరియు జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ లకు బెంతో ఒరియా గిరిజన కుల సమస్యను గూర్చి ప్రసంగించాలని కులస్తుల జాయింట్ సెక్రటరీ బృందావన్ బిసాయి, కమిటీ సభ్యులు మేఘనాత్ బిసాయి, గోపి బిసాయి వినతిపత్రం అందజేశారు. వివరాలలోకి వెలితే బ్రిటిష్ ప్రభుత్వం నుంచి 2003 వరకు తాతలు, తండ్రులు కుల ధ్రువీకరణ గుర్తింపు పొందిన పత్రాలు పొంది ఉన్నారని తరువాత అకారణంగా తమ కులధ్రువ నివాస పాత్రలు రెవెన్యూ అధికారులు నిలిపి వేశారని ఎటువంటి ప్రభుత్వ ఆదేశాలు, జీఓ, మెమో జారీ లేకుండా ఆపేశారని వారి ఆవేదనను దాసరి రాజుతో విన్నవించారు. అనంతరం ఇచ్ఛాపురం ఇంచర్జ్ దాసరి రాజు బెంతో ఒరియా గిరిజనులను ఉద్దేశించి ప్రస్తావిస్తు ఈ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల బెంతో ఒరియా కులస్తులను సాస్విత పరిష్కారం చేయాలని కుల గుర్తింపు లేక ఇక్కడ బెంతో ఒరియలు, విద్యార్థులు ప్రభుత్వ పథకాలు అందక వివిధ సమస్యలు ఉన్నాయని సరైన ఉపాధి లేక హోటల్ లో కూలీలుగా మారిన పరిస్థితిని అధికారం రాగానే పరిష్కారం చేయాలని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి, కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు సభా ముఖంగా తెలిపారు. ప్రసంగించిన దాసరి రాజుకి బెంతో ఒరియా కులస్తులు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ మరియు జనసేన పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024






## బొలిశెట్టి సమక్షంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం, కోరుమిల్లి గ్రామం నుండి జనసేన పార్టీ చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, వైయస్సార్సీపి పార్టీకి చెందిన సుమారు 150 మంది కార్యకర్తలు జనసేన పార్టీ లైజనింగ్ సభ్యులు లింగం శ్రీను ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం తాడేపల్లిగూడెం మండలం కృష్ణాపురంలో జనసేన పల్లె పోరులో భాగంగా తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఏ పల్లెకు వెళ్లినా త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇవన్నీ గాలికి వదిలి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజల సొమ్ముతో సిద్ధమనే కార్యక్రమాల్ని చేస్తూ కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును నాశనం చేస్తున్నారని, సిద్ధం అనే కార్యక్రమానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఆ డబ్బుతో రాష్ట్రంలో రహదారులు బాగుంటుందని మట్టి దోచుకుంటున్నారు సుఖ దోసుకుంటున్నారు కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను కూడా తీస్తున్నారు అందుకే ప్రజల సిద్ధంగా ఉన్నారు. ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధిస్తుందని ప్రజల కష్టాలు తీరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా మిని వారాహి ప్రారంభం





శతఘ్ని న్యూస్:రాజంపేట: జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ రాజంపేటలో వారాహి ప్రారంభంను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా అతికారి దినేష్ మన్నూరు యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేయించి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు నుంచి పట్టు బట్టలు, పూలు, పండ్లను జనసేన వీరమహిళలు, జనసేన నాయకులు, జనసైనికుల సమూహంతో వెళ్ళి అమ్మవారికి అందజేశారు. అమ్మ వారికి పూజలు నిర్వహించిన తరువాత మినివారహికి పూజలు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం తరువాత మిని వారాహిపై ఎక్కి భారీ జనసేన శ్రేణుల మధ్య అతికారి దినేష్ ఊరేగింపుగా యల్లమ్మ దేవలయం నుంచి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు బయలుదేరారు. మార్గమధ్యంలో జనసేన పార్టీ మండలాల నాయకులు భారీ గజమాలను ఏర్పాటు చేసి క్రేన్ ద్వారా అతికారి దినేష్ ను సత్కరించారు. అనంతరం జనసేన పార్టీ ఆఫీసు వద్ద సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మాట్లాడుతూ.. రాజంపేట జనసేన అడ్డా ఇక్కడ జనసేనను తెచ్చుకొని గెలిపించుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ ఇస్తాం అని చెప్పగానే సభ ప్రాంగణం అంత ఒక్కసారిగా చప్పట్లతో మారుమోగిపోయింది. జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్ మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి ఒక్క మండలాన్ని మినీ వారాహి ద్వారా సందర్శిస్తానని, అక్కడి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా రాబోవు రోజులు అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. యువతకి ప్రాధాన్యత ఇస్తూ ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జెండాని రాజంపేటలో ప్రతి గ్రామానికి తీసుకొని వెళ్లి ప్రజల పక్షాన పోరాడిన ప్రతి నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ రాయలసీమ ఆడబిడ్డలు చైతన్యంతో ముందుకు వచ్చి భావితరాల భవిష్యత్తును కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు. మహిళలని కించపరిచే విధంగా వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఈ అధికార వైసీపీ పార్టీ అహంకారాన్ని తుంచే విధంగా గట్టి తీర్పుని ఇవ్వాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా రాజంపేటలో జనసేన పార్టీ చాలా బలపడి ఉంది. జగన్మోహన్ రెడ్డికి గట్టి తిరుగుబాటు రాజంపేట నుంచి మొదలవుతుందని వ్యాఖ్యానించారు. రాజంపేట గడ్డపై జనసేన జెండా రెపరెపలాడుతోందని కీర్తన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భారీగా భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు సీనియర్ రాజకీయ నాయకులు అతికారి వెంకటయ్య, జనసేన రాష్ట కార్యదర్శులు ముఖరం చాన్, తాతంశెట్టి నాగేంద్ర, జనసేన పార్టీ రాష్ట అధికార ప్రతినిధి కీర్తన, రాయలసీమ పోగ్రాం జోన్-1 కన్వీనర్ జోగినేని మణి సిద్దవటం సర్పంచ్ ఓబులయ్య రాజంపేట నియోజకవర్గ నాయకులు కొట్టె శ్రీహరి, గుగ్గిళ్ళ నాగర్జున, పోలిశెట్టి శ్రీనువాసులు, జిగిలి ఓబులేసు, ఉపేంద్ర, వీరమహిళలలు వరలక్ష్మి, కొట్టే మణెమ్మ జనసేన నాయకులు దాదాపు 800 మంది జనసేన వీరమహిళలలు, జనసైనికులు విచ్చేశారు.

## పి.వికి అత్యున్నత గౌరవసత్కారం- తెలుగు జాతికి గర్వకారణం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ ఆధ్వర్యంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 40 డివిజన్లోని ఈశ్వర పుస్తక భాండాగారం వద్ద అడబాల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కీ.శే. పి.వి.నరసింహారావుకి భారతరత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలు అర్పించి నివాళులు అర్పించడం జరిగింది. ఇటీవల కేంద్రప్రభుత్వం తెలుగువారైన కీర్తిశేషులు మాజీ భారత ప్రధాని పాములపర్తి వేంకట నరసింహారావు గారికి దేశాత్యున్నత పురస్కారం అయిన భారతరత్న అవార్డుని ప్రకటించిన సందర్భంగా జనసేనపార్టీ శ్రేణులు తమ హర్షాన్ని స్థానిక ప్రజలతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఆనాడు దేశం క్లిష్టమైన ఆర్థిక స్థితులలో బంగారాన్ని ప్రపంచబ్యాంకు వద్ద తాకట్టుపెట్టి అప్పు తెచుకున్న వేళలో పి.వి.నరసింహారావు గారు ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందనీ, తరువాత ఆయన తీసుకున్న ఆర్థిక సంస్కరణలతో నేడు ప్రపంచదేశాల ఆర్థిక పరపతిలో అయిదవ స్థానాన్ని కలిగిఉండటానికి ఆనాడు ఆయన వేసిన బీజమే అని పేర్కొన్నారు. ఆయన బహుభాషాకోవిదుడే కాక గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. తమ నాయకుడు శ్రీ. పవన్ కళ్యాణ్ గారు 2020 సంవత్సరంలోనే పి.వి గారికి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారనీ, నేడు అది గౌరవ ప్రధాని శ్రీ.నరేంద్రమోడీ గారు నెరవేర్చారనీ ఇందుకు ధన్యవాదాలు తెలియచేసారు. ఒక తెలుగువాడికి దేశ అత్యున్నత గౌరవసత్కారం లభించడం తెలుగు జాతి గర్విస్తోందనీ ఇది భావితరాలు మరిచిపోవని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జనసేన నాయకులు మనోహర్ గుప్త, కంట రవిశంకర్, సుంకర రామకృష్ణ, సమీర్, వాసిరెడ్డి సుబ్బారావు, చీకట్ల శ్రీనివాసు, మేడూరి బాలకృష్ణ, మండపాటి ఉదయ్ భాస్కర్, రావాడ గోపి, మాచిరాజు సురేష్, రేపల్లి దుర్గాప్రసాద్, మిరియాల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024






## అలమండలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం అలమండ పంచాయతీ నాయకులు ఆధ్వర్యంలో రామభద్రపురం, చినతోలు ముండ గూడ, అప్పన్నదొర వలసలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ భాగంగా వచ్చిన రాష్ట్ర మరియు జిల్లా & నియోజకవర్గ నాయకులకి ఘన స్వాగతం పలుకుతూ భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, సాలూరు సమన్వయకర్త గేదెల రిషివర్ధన్, కురుపాం నియోజకవర్గ సమన్వయకర్త కత్రక మల్లేష్, పాలకొండ నియోజకవర్గం సమన్వయ కర్త నిమ్మల నిబ్రమ్, జిల్లా కార్యనిర్వహణ కమిటీ కార్యదర్శిలు నేరేడుపల్లి వంశీ, గార గౌరీ, పెంట శంకర్రావు(సంజు), నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ ఎల్ రంజిత్ కుమార్, లీగల్ సెల్ కేతిరెడ్డి అశోక్, పాలకొండ నియోజకవర్గ జనసేన నాయకులు జనసేన జానీ, టిడిపి వైస్ ఎంపిపి నరేష్, టిడిపి మండల నాయకులు దాస రామారావు నాయుడు, పిటిమండ ఎక్స్ ఎంపిటీసి లచ్చిరెడ్డి సుదర్శన్ రావు, రాంబద్రపురం వార్డు మెంబరు రమేష్, జనసేన మండల నాయకులు భార్గవ్, రాజేష్, అశోక్, శరత్, రాజశేఖర్ ,ధనుంజయ్, శ్రీను, పోలి నాయుడు, రమేష్, నవీన్, ధర్మ, ఎ.శంకర్రావు, నరేష్, శంకర్, శివ, తిరుపతి, ప్రేమ్ మరియు వివిధ నియోజకవర్గాల మండల జనసేన & తెలుగుదేశం నాయకులు, జనసైనికులు & కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిబ్రమ్ మాట్లాడుతూ మన్యం జిల్లాలో జనసేన పార్టీ తరుపున జెండా ఆవిష్కరణ ఇంత చక్కగా కార్యక్రమం చేసారు అంటే జగన్ పరిపాలన ఎంతటి దారుణంగా ఉన్నదో అర్థం అవుతుంది పవన్ కళ్యాణ్ పైన మీరు చూపించే అభిమానం మీ జీవితాలలో వెలుగులు నింపుతారు అని చెప్పడం జరిగింది.

## కరెంటు బిల్లులు పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ గారి నాయకత్వంలో 21వ డివిజన్ జె.రామారావుపేట ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు మండపాక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కరెంటు బిల్లులు పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని అంటూ సభలు నిర్వహ్సున్నాడనీ ఎందుకంటే కరెంటు చార్జీలను మరింతపెంచి ప్రజలను పట్టిపీడించేందుకు సిద్ధమని, పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెపుతూ కరెంటు బిల్లులు సాకు చూపెట్టి ఎగ్గొట్టడానికి వై.సి.పి సిద్ధమనీ, అలాగే ఎన్నికలంటే యుద్ధమంటున్నాడనీ, పవన్ కళ్యాణ్ గారి నేత్రుత్వంలో జనసేన పార్టీ కూడా సిద్ధం అంటున్నామనీ మాకుతోడుగా ప్రజలు కూడా సిద్ధం అంటున్నారనీ ఈప్రాంతంలోని అన్ని సామాజిక వర్గాలుకూడా వీళ్ళని గద్దెదించడానికి మేము సిదం అంటున్నారని ప్రజల సమస్యలు తీర్చడానికి జనసేనపార్టీ కూడా సిద్ధం అని నినదించారు. ఈ కార్యక్రమంలో దుగ్గన బాబ్జీ, మహేశ్వరరావు, తులసి, షేక్ అహ్మద్, గుత్తుల మల్లేశ్వరరావు, పిల్లి దుర్గారావు, షేక్ కరీం, చిక్కం సూరిబాబు, ఎండి అహ్మద్, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రామం నందు శ్రీ లక్ష్మీ అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా జనసేన నాయకుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరము జనసేన నాయకులు మరియు కార్యకర్తలతో రానున్న ఎన్నికల దృష్ట్యా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ జనసేన నాయకులు బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్. వి.సురేష్, జిల్లా ప్రొగ్రామ్ కమిటి కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీను, బెల్లంకొండ రామక్రిష్ణ, ఆది నారాయణ, ఆవుల వెంకట్, షఫీ, యాదగిరి శివ, గుండెబొమ్ము శ్రీను, రాయవరం జనసేన నాయకులు చందు, వెంకట నారాయణ, కార్తీక్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఎన్నికల్లో గెలిచేందుకు కేఆర్ టీం సభ్యులకు బాధ్యతలు ఇవ్వాలి



శతఘ్ని న్యూస్: నెల్లూరు, కాప్స్ రాక్స్ (కేఆర్) నెల్లూరు టీం సభ్యులు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జి పొంగూరి నారాయణని మర్యాదపూర్వకంగా కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కలిసి నడుస్తామని ఎన్నికల్లో గెలిచేందుకు కేఆర్ టీం సభ్యులకు బాధ్యతలు ఇవ్వాలని కోరారు. స్టేట్ పిఆర్ఓ పసుపర్తి కిషోర్, గాదిరాజు అశోక్, బావిశెట్టి వెంకట కిషోర్, శివ, రమేష్, సుచిత్, మరియు జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్త మృతికి సంతాపం

శతఘ్ని న్యూస్: కుప్పం, రామకుప్పం మండల పరిధిలోని వీర్ణమాల పెద్ద తండా గ్రామపంచాయతీ బండ కొత్తూరు తండా గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త శివ నాయక్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు రామకుప్పం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హరీష్ జిల్లా కార్యదర్శి రామమూర్తి మండల నాయకులు శ్రీకాంత్, భాస్కర్, పవన్, సురేష్, సోమునాయక్, రాజేష్ నాయక్, తాంజిల్ బాషా, బాబు, సంతోష్ నాయక్, రాజేంద్ర నాయక్ తదితరులు బండ కొత్తూరు తండా గ్రామానికి వెళ్లి శివ నాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున 10 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 12 ఫిబ్రవరి 2024




## సర్వేపల్లి యువత చూపు- జనసేన వైపు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో యూత్ లీడర్ లిఖిత్ అండ్ టీమ్ తోపాటు 30 కుటుంబాలు జనసేనలోకి చేరాయి. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. యువత చూపు జనసేన వైపు ఉందని, రాబోయే రోజుల్లో యువత రాజకీయాల్లో బలంగా నిలబడాలని వారికి ఎప్పుడూ జనసేన పార్టీ అండగా ఉంటుంది. మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ కూడా యువతకి అండగా నిలబడిన పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ కావచ్చు, రాజకీయ నాయకుడు కావచ్చు, ఎన్నికల సమయంలో వాటర్ ప్యాకెట్, బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి జెండాలు ముగించుకున్నారే తప్ప వాళ్ళకి రక్షణగా నిలబడిన పరిస్థితుల్లో జనసేన ని పవన్ కళ్యాణ్ గారు ఏదైతే జనసేన జెండా మోసే ప్రతి కార్యకర్తకి అండగా క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొచ్చి వారికి వారి కుటుంబానికి ఒక రక్షణ కవచం లాగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వం ఉపయోగపడుతుంది. దీనివల్ల గబుక్కున యాక్సిడెంట్ అయ్యి వైద్య నిమిత్తం హాస్పిటల్ జాయిన్ అయినప్పుడు 50వేల రూపాయలు వరకు ఉపయోగించుకోవచ్చు, ప్రాణాపాయ పరిస్థితి అయితే ఐదు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అందించే విధంగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది. ఈరోజు ఈ రాష్ట్రంలో యువత బాగుంటే, రాష్ట్రం బాగుంటది కాబట్టి యువతని సాధనంగా ఆహ్వానిస్తున్న వారికి ఎప్పుడూ కూడా అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా నాయకురాలు గుమ్మినేనివాణి భవాని, స్థానిక నాయకులు రహీం, అక్బర్, మస్తాన్, అశోక్, పవన్, గిరీష్, మండల కార్యదర్శి శ్రీహరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలంలోని, పాటురు వారి ఖండ్రిగ గ్రామం నుంచి బెల్లంకొండ రమేష్ సమక్షంలో గ్రామ యువత జనసేన పార్టీ ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మనుబోలు గణపతి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన-టీడీపీ ఉమ్మడి గెలుపుకు యువత కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ గ్రామ యువతను జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల నాయకులు పోలూరు పెంచల నరసింహా, వీరబాబు, చినకంగారి కసుమూరు, పి. మల్లి, తాండ్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.



## వాసగిరి మణికంఠని సత్కరించిన ఇందిరమ్మ బోర్డ్ కాలనీ యువత

శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం, జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠని గుంతకల్ పట్టణం ధోని ముక్కల రోడ్డు ఇందిరమ్మ బోర్డ్ కాలనీ చెందిన పలువురు యువకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ యువకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంతకల్ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీరడానికి ఉపాధి అవకాశాలు పెరిగేలా జనసేన పార్టీ కృషి చేయాలని. ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని, వారికి సంబంధించిన పిల్లలు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా చెబుతున్నారని వారి ఆవేదనను తెలియజేశారు. అనంతరం వాసగిరి మణికంఠ గారు మాట్లాడుతూ వైసీపీ సర్కార్ గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులకు తీరని ద్రోహం చేసిందని. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దదించేలా రాబోవు ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీ విజయానికి నిస్వార్థంగా కృషి చేయాలని కోరారు. తద్వారా జనసేన పార్టీ యువకులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యంగా కళ్యాణ్ ప్రతి నియోజకవర్గంలో 500 మంది యువ పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని ఉద్దేశంతో వారు ఉపాధి కల్పించేలా మారేందుకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ యువకులకు తెలియజేశారు.









శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 12 ఫిబ్రవరి 2024




# ఘనంగా జనసేన ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులతో నగిరెడ్డి కాశీనరేష్ అధ్యక్షతన రెడ్డి అప్పల నాయుడు సమక్షంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా ఎన్నికల నిర్వహణ కన్వీనర్ రాఘవయ్య చౌదరి, జనసేన నాయకులు నారా శేషు వివిధ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు ఏలూరులో రెడ్డి అప్పల నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి వివిధ పార్టీల నుండి సుమారు 500 మంది నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. వీరికి రెడ్డి అప్పల నాయుడు, ఘంటసాల వెంకటలక్ష్మీ, నారా శేషు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరికి రానున్న 2024 ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్ళాలో అని దిశా నిర్దేశం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటంలో మీరందరూ సహకరించాలని రానున్న రోజుల్లో ఏలూరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రెడ్డి అప్పల నాయుడు సూచించారు. రాబోయే రోజుల్లో జనసేన జెండా ఎగురవేయడం కోసం కావలసిన ప్రణాలికను రచించడం కోసం వ్యూహాత్మకంగా ఈరోజున ఉన్న అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే దిశగా మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు ఆళ్ళనాని ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను మరోసారి మాయమాటలతో మోసం చేయడానికి జగన్ రెడ్డి ఆళ్ళనాని కుట్రలు పన్నుతున్నారు. ఐతే ఈసారి మోసపోవడానికి ఏలూరు జనం సిద్ధంగా లేరనే విషయాన్ని గుర్తించాలని రెడ్డి అప్పల నాయుడు స్పష్టంగా తెలియజేశారు. నా ఎదుగుదల చూసి ఓర్వలేక నాపై నిరాధారమైన ఆరోపణలు చేయిస్తున్నాడు. ఈ ఆళ్ళనాని ఏలూరులో ఆళ్ళనాని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా చేయని స్కాం ఏదైనా ఉందా అని తిరిగి ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ఆసుపత్రికి వస్తే మంచానికి ఒక రేటు, ఆక్సిజన్ గాలికి ఒక రేటు, రెమిడీస్ వీర్ ఇంజక్షన్లు బ్లాక్ లో అమ్మకాలు, ప్రైవేట్ ఆసుపత్రిలోని లాభాల్లో మీకు వాటాలు, కొవ్వొత్తుల వెలుగులో మీరు చేయించిన ఆపరేషన్లు, ఇవి మీ ఘనతలు ఇంకా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని, గవర్నమెంట్ హాస్పిటల్ లోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో కోటాను కోట్లు లూటీ చేయించిన ఘనత మీది కాదా..? మీరు కూడా నన్ను విమర్శిస్తారా అని ధ్వజమెత్తారు. దహన సంస్కారానికి వచ్చే వాళ్ళ కోసం ఫ్లాష్ సంస్థ వారు ఏర్పాటు చేసిన షెడ్ నీ కూల్చింది మీరు కాదా, ఎమ్మెల్యేగా మీరు వచ్చిన తరువాత వీధుల్లోని యువత గంజాయికి అలవాటు పడ్డారు. ఏలూరులో ఉపాధి కరువైంది. ఉన్న ఒక్క జూట్ మిల్లు పరిశ్రమ మూతపడ్డాయి. రోడ్ల మధ్యలో గుంతలు ఉన్నాయో గుంతల మధ్యలో రోడ్లు ఉన్నాయో అర్ధం కానీ పరిస్తితి. ఏలూరులో మేము జనసేన పార్టీ తరపున అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. శనివారపు పేటలోని దేవాంగుల పేటలో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో మేము పోరాడి వేయించాము. వంగాయగూడెంలో డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్యపై పోరాటం చేశాము. ఫిలాస పేటలో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు మీద ముందుగా మేము నిరశన చేస్తేనే మీలో చలనం వచ్చిందన్నారు. ఏలూరుకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు. ఏలూరుకు వచ్చిన ఆదాయాన్ని ఏ రూపంలో ఖర్చు చేశారో శ్వేతపత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరులో మీది 30 సంవత్సరాల ప్రస్థానం. కానీ మీరు ఏలూరుకు చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం. ఇప్పటికీ ఏలూరు ప్రజలు మిమ్మల్ని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు.







